www.prajasakti.com
ప్రజాశక్తి
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం 16 జూన్ 2023



పారదర్శకంగా సచివాలయ కార్యదర్శుల బదిలీలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల విభాగం డైరెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన కార్యదర్శుల బదిలీ ప్రక్రియను నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహిస్తున్నామని కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. కార్యాలయంలోని ఎపిజె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన సచివాలయాల కార్యదర్శుల బదిలీల ప్రక్రియను కమిషనర్ పర్యవేక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ జిల్లా పరిధిలోని నెల్లూరు నగర పాలక సంస్థ, పురపాలకాలు, నగర పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న వార్డు సచివాలయాల కార్యదర్శుల ఆప్షన్ అభ్యర్థనల మేరకు బదిలీల ప్రక్రియను నిర్వహిస్తున్నామని తెలిపారు. బదిలీల ప్రక్రియలో కావలి, గూడూరు, నాయుడు పేట, వెంకటగిరి, ఆత్మకూరు, సూళ్లూరుపేట కమిషనర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీల ప్రక్రియన పర్యవేక్షిస్తున్న కమిషనర్

యువతకు ఉపాధి లేకుండా చేశారు..!

మత్తు ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు.. - యువతతో నారా లోకేష్ భేటి

యువతనుద్దేశించి మాట్లాడుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని యువతకు ఉపాధి, ఉద్యోగం లేకుండా చేశారని, మత్తు ఆంధ్రగా మార్చారని టిడిపి యువనేత నారా లోకేష్ విమర్శించారు. గురువారం యువగళం పాదయాత్ర ఆత్మకూరు నియోజకవర్గంలో మూడో రోజు కొనసాగింది. ఉదయం ఆత్మకూరు నియోజకవర్గం బొమ్మవరం క్యాంప్ సైట్ వద్ద యువతతో హలో లోకేష్ కార్యక్రమం నిర్వహించారు.. జగన్ పాలనలో జాబ్ క్యాలెండర్ విడుదల కాలేదని, పరిశ్రమలు రావడం లేదని, రాష్ట్రంలో ఐటి కంపెనీలు లేక ఇతర రాష్ట్రాలు వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నామని యువత లోకేస్‌కు వివరించారు. లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో విదేశీ విద్య పథకం రద్దు చేశారని, ఎపిలో డ్రగ్స్, గంజాయి వినియోగం పెరిగిపో యిందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంకి వచ్చిన సెంచురీ ప్లై వుడ్ పరిశ్రమను జగన్ వేరే చోటకి తరలించారన్నారు. జగన్ పాలనలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీలో అనేక అవకతవకలు జరుగు తున్నా యని విమర్శించారు. ఆత్మకూరులో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని,జగన్ పాలనలో స్కిల్ డెవలప్మెంట్‌ని నిర్వీర్యం చేసి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలోఉన్నారన్నారు. సోమశిల ముంపు బాధితులకు ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదన్నారు. జగన్ ప్రభుత్వం ఫైబర్ గ్రిడ్ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. చంద్రబాబు పాలనలో ఎపి జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా ఉందని, జగన్ పాలనలో ఎపి గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారిపోయిందన్నారు. వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబే గంజాయి డాన్. ఇతర రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేస్తున్నాడని, .టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి పై యుద్ధం ప్రకటిస్తామన్నారు. గంజాయి సరఫరా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నేతలు తిరుమల నాయుడు, అమ్రుల్లా, వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఆనం శుభకర్‌రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

లోకేష్‌కు అపూర్వ స్వాగతం

ప్రజాశక్తి-అనంతసాగరం : అనంతసాగరం మండలంలో మూడో రోజు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సాగింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కావాల్సిన పాదయాత్ర సాయంత్రం 5 గంటలకు ఆలస్యంగా ప్రారంభమైంది. పాదయాత్ర సాయంత్రం 5 గంటలకు ప్రారంభం అయినప్పటికీ అందరిలోనూ అభిమానుల్లో ఉత్సాహం తగ్గలేదు. బస శిబిరం నుండి ప్రారంభం అయిన పాదయాత్ర గుడి గుంట మీదుగా చిలకలమర్రి గ్రామానికి చేరుకుంది. అప్పటికే అక్కడ వేలాదిగా లోకేష్ రాకకై ఎదురుచూస్తున్న జన సందోహం మాజీ మండల అధ్యక్షుడు మునగపాటి సుబ్బరాజు ఆధ్వర్యంలో ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. చిలకల మర్రి బస్టాండ్ సెంటర్ వద్ద మహిళలు లోకేష్‌కు హారతులు పట్టి ఆశీర్వచనాలు చేశారు. లోకేష్ అందరికీ అభివాదం చేస్తున్న సమయంలో వేలాదిగా వచ్చిన జన సందోహం జైజై ద్వానాలు చేశారు. ఇలాంటి ఆదరణ నే రాబోవు ఎన్నికల్లోను కనపరచాలని, మరల రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును గెలిపించాలని లోకేష్ వారినీ అభ్యర్థించారు. అనంతరం పాదయాత్ర మంగుపల్లి కామిరెడ్డిపాడు గౌరవరం సంజీవ్ నగర్ మీదుగా అనంతసాగరంకు చేరుకుంది. అనంతసాగరం గ్రామ శివారు ప్రాంతంలో లోకేష్ బస చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

అనంతసాగరం మండలంలో లోకేస్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు : మున్సిపల్ కార్మికులను ముఖ్యమంత్రి నట్టేట ముంచారని. ఇప్పటికైనా ప్రతిపక్ష హోదాలో ఉన్న సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చేసిన హామీలు అమలు చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటి యు) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు తమ ఉద్యోగాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ బారాషాహిద్ దర్గా నుంచి ర్యాలీ నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం, పాదయాత్రలు నిర్వహించే సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసే దిశగా నామమాత్రపు చర్యలైనా తీసుకోలేదన్నారు. ధర్నా అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, రూరల్ కార్యదర్శి బత్తల కిష్టయ్య, సిఐటియు నగర రూరల్ కార్యదర్శులు జి నాగేశ్వరరావు, కిన్నెర కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్,దేశ మూర్తి,కామాక్షమ్మ, సుజాతమ్మ, మారుతి,భాగ్యమ్మ, కొండమ్మ, జయ కుమార్,షబ్బీర్ ఉన్నారు.

నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు , మున్సిపల్ కార్మికులు

పాఠశాలల్లో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : మనబడి నాడు- నేడు పథకంలో పాఠశాలల తరగతి గదుల్లో స్మార్ట్ టీవీల ఏర్పాటు ,ఇంటర్నెట్ కనెక్షన్లు త్వరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. నగరం లోని ఆర్ ఎస్ ఆర్ కార్పొరేషన్ హైస్కూల్, నవలాకుల తోటలు లోని జిల్లా పరిషత్ హైస్కూలును కలెక్టర్ ఎం హరి నారాయణన్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. తొలుత నగరంలోని ఆర్ ఎస్ ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌ను సందర్శించి మనబడి నాడు -నేడు కింద చేపడుతున్న తరగతి గదుల నిర్మాణం , తరగతి గదుల్లో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ టీవీలు ,ఇంటర్నెట్ కనెక్షన్ , గ్రీన్ బోర్డ్ లు ఏర్పాటు పనులను పరిశీలించారు. స్కూల్లో విద్యార్థులకు త్రాగునీటి కోసం ఏర్పాటుచేసిన త్రాగునీటి వనరు వద్ద అపరిశుభ్రంగా ఉండడం గమనించిన పరిశుభ్రంగా ఉంచాలని హెడ్మాస్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు ఇస్తూ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ నిర్లక్ష్యం వహించడం తగదని హెచ్‌ఎం మధుసూదన బాబు ను హెచ్చరించారు. కలెక్టర్ నవలాకుల తోటలు జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించారు.

మధ్యాహ్నం భోజనం పరిశీలన

పాఠశాలల తనిఖీల్లో భాగంగా నవలాకుల తోట ప్రాంతంలోని జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్నన భోజన పథకం తీరును తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని పరిశీలించారు. పాఠశాలకు ఎంత మంది విద్యార్థులు హాజరైయ్యారని, ఎన్ని కోడిగుడ్లు ఉడికించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని, మధ్యాహ్నభోజన ఏజన్సీ వారిని ప్రశ్నించారు. పాఠశాలకు 195 మంది విద్యార్థులు హాజరయ్యారని, కోడిగుడ్లు 195 ఉడికించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందజేస్తు న్నట్లు తెలిపారు. కోడిగుడ్లు తక్కువ సంఖ్యలో ఉన్నట్లు కలెక్టర్ అనుమానించి లెక్కించాల్సిందిగా కల్కర్ ఆదేశించారు. ఉడికించిన కోడిగుడ్లు లెక్కించడంతో అసలు వ్యవహారం బయట పడింది. 140 గుడ్లు ఉండటంతో ఏజెన్సీపైనా, సక్రమంగా పర్యవేక్షించని హెచ్‌ఎం శ్రీనివాసులుపై చర్యలు తీసు కోవాలని డిఇఒను ఆదేశించారు. డిఇఒ గంగాభవాని, సమగ్ర శిక్ష ఎ పి సి, ఉషారాణి ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్నకలెక్టర్

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి నెల్లూరు

నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను నిర్దేశించిన లక్ష్యాల మేరకు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఎం హరి నారాయణన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, పలు శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులతో కలసి అమరావతి నుండి జగనన్న సురక్ష, సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధన, రీ సర్వే, రెవెన్యూ అంశాలకు సంబంధించిన స్పందన గ్రీవెన్స్, నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు కార్యక్రమం కింద చేపడుతున్న ఇళ్ల నిర్మాణాల పురోగతి, ప్రాధాన్యతా భవనాల నిర్మాణాల పురోగతి, ఉపాధి హామీ పథకం కింద పని దినాల కల్పన తదితర అంశాల పురోగతిపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. కలెక్టర్ హరి నారాయణన్, జిల్లాలో నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు కార్యక్రమం క్రింద చేపడుతున్న ఇళ్ల నిర్మాణాల పురోగతిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరిస్తూ, స్టేజి వారీగా ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ప్రతి రోజు సమీక్షిస్తూ వివిధ స్టేజిలో ఉన్న గహ నిర్మాణాల పనులను వేగవంతం అయ్యేలా అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ , సిఎస్‌కు వివరించారు. గత రెండు వారాల్లో సుమారు 10 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాద్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డిఆర్డీఏ, డ్వామా, హౌసింగ్, సిఐసిడీఎస్ పిడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, నాగరాజు, సౌజన్య, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి నారాయణకు ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి శుభాకాంక్షలు

ప్రజాశక్తి నెల్లూరు

టిడిపి నాయకులు, మాజీ మంత్రి పొంగూరు నారా యణను రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం రోజు మాజీ మంత్రి నారాయణ పుట్టినరోజు కావడంతో ఆయనకు రూరల్ ఎంఎల్ఎ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



నారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

గర్భిణులకు పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు : ఆటపాటలతో కూడుకున్న అమ్మఒడి లాంటిది అంగన్‌వాడీ బడి అని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ శర్మిష్ట పేర్కొన్నారు. మండలంలోని మాచవరం అంగన్‌వాడీ కేంద్రంలో సెంటర్ -2లో గురువారం జన భాగీదారి కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వము అందిస్తున్న పోషక పదార్థాలు గురించి అవగాహన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడారు. మూడేళ్ల పైబడిన చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా సిడిపిఒ,పంచాయతీ సెక్రెటరీ సమక్షంలో 12 మందికి జనన ధవీకరణ పత్రాలు మంజూరు చేశారు. సూపర్‌వైజర్ ప్రభావతి, పంచాయతీ సెక్రెటరీ అంజయ్య, సచివాలయం మహిళ కానిస్టేబుల్ కల్పన పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వివిపాలెం తహాశీల్దార్ కె సుందరమ్మకు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యుటీ అమలు చేయాలని, ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం అంగన్‌వాడీ కార్యకర్తగా పని చేస్తున్న సవలం హనుమా యమ్మను ట్రాక్టర్‌తో తొక్కి చంపిన రావి కొండల రావును కఠినంగా శిక్షించాలని కోరారు. సిఐటియు నాయకులు కుంచాల అనిల్‌కుమార్, జిల్లా కమిటి సభ్యులు ఆర్ సరస్వతి, ఎ అరుణ, కె చెంచులక్ష్మి, వి వరలక్ష్మి, కె రాధ, పి రమాదేవి, సరళకుమారి తదితరులున్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలో ఖాళీగా ఉన్న గ్రామ సచివాలయాల పరిధిలోని వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఒ షేక్ రఫీక్‌అహ్మద్ గురువారం తెలిపారు. ఈ నెల 16వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నూకవరం, పోలి నేనిచెరువు, కలవళ్ళ గ్రామాల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీగా ఉందన్నారు. 19వ తేదిన ఎంపిడిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

గోచిపాతల మోషే కృతజ్ఞతలు

ప్రజాశక్తి -కందుకూరు మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో మంగళవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి పొలీట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సారథ్యంలో ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు యం.యస్ రాజు అధ్యక్షతన మంగళవారం జరిగిన "మాదిగల ఆత్మీయ సమావేశం విజయవంతం చేసిన మాదిగలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు టిడిపి నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి గోచిపాతల మోషే పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మాదిగలను ఆర్థికంగా , సామా జికంగా , రాజకీయంగా అణగదొక్కిన వైసిపి ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి మాదిగలకు అండగా నిలిచిందన్నారు.

తోట దగ్ధం

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు సమీపంలోని ఉప్పుటేరు దగ్గర రామాల సుబ్బరామిరెడ్డి అనే రైతుకు చెందిన మూడున్నర ఎకరాల చౌక తోట అగ్ని ప్రమాదానికి గురైంది దీంతో సుమారు రూ. 8 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు అధికారులకు తెలిపారు. చౌవక తోటలో ఉన్న విద్యుత్ వైర్లు రాసుకుని నిప్పురవ్వలు పడడంతో మంటలు చెలరేగి చెట్లు కాలిపోయాయి. కందుకూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చినా దారి మార్గం లేకపోవడంతో చివరకు స్థానిక రైతులే మంటలను ఆర్పేందుకు యత్నించారు. అయినా ఫలిత లేదని బాధిత రైతు తెలిపారు అధికారులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి నష్టపరిహారాన్ని ఇప్పించి న్యాయం చేయాలని రైతు కోరారు.

విద్యుత్ భవన్ ఎదుట టిడిపి ఆందోళన

ప్రజాశక్తి-నెల్లూరు

ట్రూ ఆప్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారాలు మోపడం సరికాదంటూ టిడిపి నగర ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీని వాసులరెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ భవన్ ఎదుట ఆయన ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వ షరతులకు లోబడి ఇప్పటి వరకు ట్రూ అప్ చార్జీలను 8 సార్లు పెంచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత విధానల వల్ల ప్రజలపై వేల కోట్ల అదనపు భారం పడుతుందన్నారు. పాదయాత్ర చేసే సమయంలో రాష్ట్రంలో అధికారం కోసం అందరికీ ముద్దులు పెట్టిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రూప్‌చార్జీల పేరుతో పిడి గుద్దులు గుద్దుతున్నారని ఆయన విమర్శించారు. టిడిపి నగర అధ్యక్షుడు మమిడల మదు, మాజీ కార్పొరేటర్లు పిట్టి సత్య నాగేశ్వర్ రావ్, కప్పిర శ్రీనివాసులు, కువరప్పు బాలాజీ,ఆకుల. హనుమంత్ రావ్, మోయుధిన్, మహేంద్ర రెడ్డి, జాఫర్ షరీఫ్, బ్రహ్మం గుప్తా, పసుపులేటి మల్లికార్జున, ప్రశాంత, జహీర్,రేవతి, రమణయ్య, వెంకయ్య యాదవ్, ఏడుకొండలు, ఖాదర్ బాషా ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

ముత్తుకూరులో అదాని జూనియర్ కళాశాల ప్రారంభం

ప్రజాశక్తి నెల్లూరు

విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అదాని కృష్ణపట్నం పోర్టు కార్పొరేట్ అఫైర్స్ హెడ్ గంటా వేణుగోపాల్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ముత్తుకూరులో పోర్ట్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అదాని జూనియర్ కళాశాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు ఏకైక మార్గం విద్యేనని తెలిపారు. ఇప్పటివరకు ఉన్నత పాఠశాలను నిర్వహిస్తున్న అదాని ఫౌండేషన్ నేటి నుంచి అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన జూనియర్ కళాశాలను ఏర్పాటుచేసి విద్యార్థులకు ఉచిత విద్యను అందించే లక్ష్యంగా అదాని ఫౌండేషన్ కషి చేస్తుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అదాని జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ, బైపిసి,, హెచ్ఇసి ,సిఇసి ఇతర గ్రూపుల కు విద్యాబోధన ఉంటుందని నాణ్యమైన విద్యను అందించేందుకు అదాని ఫౌండేషన్ కషి చేస్తుందని అదాని ఫౌండేషన్ ప్రతినిధి రాజేష్ రంజన్, ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం నూతన కళాశాల లో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ ను వారు పరిశీలించారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ జె. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

కళాశాలను ప్రారంభిస్తున్న దృశ్యం

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సదస్సులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలం లోని పేడూరు గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు జరిగింది. తహశీల్దార్ మాట్లాడుతూ మండ లంలో పెండింగ్‌లో ఉన్న మ్యూటే షన్లను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు వారంలోగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసు కొంటామని హమీద్ తెలిపారు. ఆర్ఐ సునీల్ రెడ్డి, విఆర్ఓ చలపతి పాల్గొన్నారు.

11వ డివిజన్‌లో..

ప్రజాశక్తి-నెల్లూరు :నగర శాసనసభ్యులు డాక్టర్ పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహశీల్దార్ అబ్దుల్ ఖాదర్ 11వ డివిజన్ ప్రాంతంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అరుణ బాలకష్ణ పాల్గొని ప్రజాసమస్యలను అధికారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూసర్వే వల్ల లబ్ధిదారుడికి సంబంధించిన భూమి పూర్తిగా సర్వే నిర్వహించి పొజిషన్ సర్టిఫికెట్ అధికారులు అందజేస్తారన్నారు. ఏళ్లతరబడి కాలువ కట్టలపై నిర్వహించే వారు కూడా ఈ పథకం ద్వారా పొజిషన్ సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చిన వారికి వారి సర్టిఫికెట్లు పరిశీలించి జెన్యూన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు సమస్యలు డివిజన్లో ప్రజలకు బియ్యం పంపిణీలో ప్రతినెల కొంతమంది లబ్ధిదారులకు డివిజన్ పరిధిలోనీ రేషన్ షాపుకు స్టాక్ తక్కువ రావడం వల్ల బియ్యం రావడంలేదని అధికారి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో 11 వ వార్డు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి 'సోమిరెడ్డి'

'యువగళం' పాదయాత్రకు బ్రహ్మరథం

ప్రజాశక్తి నెల్లూరు

జిల్లాలో లోకేష్‌బాబు యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింహపురి గడ్డపైకి అడుగుపెట్టిన రోజే ప్రజలు వేలాదిగా తరలివచ్చి లోకేష్ బాబును ఆశీర్వదించారన్నారు.టిడిపి ఆరష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

పొదలకూరు :విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే మార్గ దర్శకంగా నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు పట్టణంలోని డిఎన్ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్వేపల్లి నియోజకవర్గ స్థాయి జగనన్న ఆణిముత్యాలకు ఆయన ప్రోత్సాహక నగదు బహుమ తులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. అనంతరం ఆయన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు వరుసగా 15 వేలు, 10 వేలు, 5 వేలు రూపాయలను అందజేశారు. పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, అరుణమ్మ, వైసిపి నేతలు జి. గోపాల్ రెడ్డి, పి. రమణారెడ్డి, ఏనుగు శశిధర్ రెడ్డి ఉన్నారు.

విరాళం అందజేత

కందుకూరు :అంకమ్మ తల్లి దేవస్థానం నిర్మాణం కోసం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణం కోసం బెజవాడ నరేష్ ధర్మపత్ని రమాదేవి గార్ల కుమారులు వెంకట శరణ్, వెంకట సాయి కలిసి 10,116/- రూ కమిటీ సభ్యులు యెనిమిరెడ్డి వెంకట రెడ్డికి అందజేశారు.

వెంకటేశ్వర్లు మృతికి నివాళి

వెంకటాచలం :మండలంలోని కాకుటూరు సర్పంచ్ డబ్బుగుంట వెంకమ్మ తనయుడు, సీనియర్ నాయకులు డబ్బుగుంట వెంకటేశ్వర్లు గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గురువారం టిడిపి నేతలతో కలిసి కాకుటూరు గ్రామంలోని వారి నివాసానికి చేరుకొని డబ్బుగుంట వెంకటేశ్వర్లు మృతదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకటేశ్వర్లు కాకుటూరు గ్రామ అభివద్ధికి ఎంతగానో కషి చేశారని కొనియాడారు. వెంకటాచలం మండలం రామదాసుకండ్రిగ గ్రామానికి చెందిన టిడిపి నేత వాకా మోహన్ తండ్రి వాకా రమణయ్య ఇటీవల మతి చెందారు. గురువారం జరిగిన ఉత్తర్ క్రియల్లో పాల్గొని రమణయ్య చిత్రపటానికి నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. వాకా మోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కుంకాల దశరథ నాగేంద్రప్రసాద్ పరామర్శించినవారిలో ఉన్నారు.

వైసిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి మృతి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలం వరిగొండ గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు అద్దంకి రామ్మూర్తి (75) గురువారం మతి చెందారు. రామ్మూర్తి మతదేహాన్ని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంభ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అభివద్ధి కోసం రామ్మూర్తి అందించిన సేవలను మంత్రి గుర్తు చేసుకొన్నారు. రామ్మూర్తి మత దేహాన్ని సందర్శించిన వారిలో స్థానిక వైసిపి నాయకులు గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, చిల్లకూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, నెల్లిపూడి సునీల్ రెడ్డి ఉన్నారు.

అర్హులు ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి -కందుకూరు . :పద్దెనిమిదేళ్ల దాటిన యువకులు ఓటరుగా నమోదు చేయిం చుకోవాలని టిడిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ కోరారు. గురు వారం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంటు, అసెంబ్లీ సాధారణ ఎన్నికలు వచ్చే ఏడాది జరుగనున్న నేపథ్యంలో అర్హులందరినీ ఓటర్లుగా చేర్చేందుకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కల్పించిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అత్యవసర సమయంలో బయటికి రావాలి

ప్రజాశక్తి-ఉదయగిరి:మండల ప్రజలు అధిక ఉష్ణోగ్రత వల్ల వడదెబ్బకు గురి కాకుండా అత్యవసర పరిస్థితుల్లోని బయటికి రావాలని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం డిడిఓ ఝాన్సీ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ అధిక వేడి గాలులు ఉన్న సమయంలో బయటకు రావద్దని అత్యవసర పరిస్థితుల్లో ఉదయం తొమ్మిదిలోకి సాయంత్రం 4:30 నుండి తమ పనులను చేసుకోవాలన్నారు. బయటకు వచ్చేటపుడు లీటర్ నీటిని తమ వెంట తీసుకొని ప్రయాణం చేయాలన్నారు. పనుల ప్రదేశాలలో సిబ్బంది కి ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి రావాలని ఆమె కోరారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ప్రతి ఒక్కరు వాడాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

విద్యా కానుకలు అందజేత

ప్రజాశక్తి-కొడవలూరు :సర్కార్ బడుల్లోని పేద విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలు వరమని వైసిపి నాయకుడు అడపాల మోహనకష్ణ పేర్కొన్నారు. మండలంలోని గండవరం జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఆయన జగనన్న విద్యా కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. విద్యార్థులు పైసా ఖర్చు లేకుండా సకల వసతులతో మెరుగైన బోధన పొందేలా సర్కారుబడులను ముఖ్యమంత్రి తీర్చిదిద్దారని ప్రశంసించారు. కార్యక్రమంలో హెచ్ఎం జి.శ్రీనివాసరావు, వైసిపి నాయకుడు రామిరెడ్డి, రాజేష్ హిందీ పండిట్, జి నాగభూషణం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తులు, బూట్లు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, బిట్రగుంట రైల్వే ఇంగ్లీష్ మీడియం రైల్వే గ్రౌండ్ లో స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ ఫుట్బాల్ క్రీడాకారులు నవీద్ అధ్యక్షతన క్రీడాకారులు ఫట్బాల్ శిక్షణ ముగింపు సందర్భంగా గురువారం క్రీడాకారులకు బూట్లు, క్రీడా దుస్తులు ,సర్టిఫికెట్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేవరల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా బి ఎన్ ఆర్ క్రీడాకారులకు వస్తువుల్ని ఇస్తున్నారన్నారు.కార్యక్రమంలో సమీఉల్లా, క్రీడాకారుల్ధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలకు ప్రజలే బుద్ధిచెబుతారు..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాలన్ని ఏకమైనా ప్రజలు ఓటు రూపంలో సరైన బుద్ధి చెబుతారని మండల పరిషత్ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయంతికి, వర్ధంతికి తేడా తెలియని లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేపడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఎదుర్కొనలేక అన్ని పార్టీలు ఒక్కటయ్యాయన్నారు. జగన్ మోహన్ రెడ్డి విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన అందచేస్తున్నారన్నారు.అంతేకాక ఆణిముత్యాల పేరుతో విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని, రాష్ట్ర, జిల్లా, మండలస్థాయిలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందచేస్తూ వారి విద్యాభివద్ధిని పెంపొందిస్తున్నారన్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, అశోక్ తదితరులున్నారు.

వికలాంగుల కాలనీలో అక్రమ కట్టడాలు

ప్రజాశక్తి-కావలి: ముసునూరు వికలాంగుల కాలనీలో,పార్క్ స్థలంలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని, తక్షణం వాటిని తొలగించాలని వికలాంగుల హక్కుల వేదిక జాతీయ కార్యదర్శి మండవ వెంకట్రావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం అయన మీడియా తో మాట్లాడుతూ క్రితంలో రెండు సార్లు నిర్మించిన అక్రమ కట్టడాలు రెవెన్యూ, మున్సిపలిటీ,పోలీస్ వారు కూల్చి వేశారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో వికలాంగుల ప్లాట్స్ ,పార్కుల్లోదొంగపట్టాలు సష్టించి, అక్రమ కట్టుబడి చేయుచున్నారని ఆరోపించారు.దీనికి బాహటంగానే రెవెన్యూ అధికారుల అండదండలు ఉన్నవన్నారు.అక్రమ కట్టుబడి దారులు ఫోన్లలో చెప్పుకుంటున్నారన్నారు. వైసీపీ నాయకుల అక్రమాల లిస్టులో ఇదికూడా చేరి పోతుందిలే! అని కొంతమంది అధికారులు కూడా సొమ్ము చేసుకొంటున్నారని ఆరోపించారు. అధికారులు స్పం దించి అక్రమ కట్టడాలను తొలగించి వికలాంగులకు భరోసా కల్పిం చాలని డిమాండ్ చేశారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-సీతారామపురం: మండలంలోని పలు చోట్ల ఖాళీగా ఉన్న రెండు గ్రామ వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలుపుతూ మారంరెడ్డి పల్లి (బీసీ మహిళ) 1, చిన్ననాగంపల్లి (బీసి జనరల్)1,పబ్బులేటి పల్లి(బీసీ మహిళ) 1 మండలంలో మొత్తం 3 వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ పోస్టులకు పదవ తరగతి అర్హత కలిగి ఉన్నవారు ఈ నెల 16వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవా లన్నారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన వారు మాత్రమే అర్హులన్నారు.17 వ తేదీన దరఖాస్తులను పరిశీలించి, 19 వ తేదీ అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహిస్తామని ఎంపికైన అభ్యర్థులకు 20 వ తేదీన నియామక పత్రాలను అందజేస్తా మన్నారు.

డాక్టర్ ప్రభాకర్నాయుడు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి :డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ ఆస్పత్రిలో ప్రముఖ శస్త్ర, వైద్యనిపుణులు, మాజీ మున్సిపల్ చైర్మన్, పేద బడుగు బలహీన వర్గాల ప్రేమ పాత్రులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు 86వ జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం కావలి లో స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాష ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వహకులు, కేక్ను కట్చేసి, దుస్సాలువాలు, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో వక్తలుమాట్లాడుతూ డాక్టర్ ప్రభాకర్ నాయుడు 86సం వయస్సులో కూడ ఏ సమయంలో రోగులు వచ్చినా ప్రశాంతంగా పరీక్షించి, ధైర్యం చెప్పి వైద్యం అందిస్తున్నారన్నారు.కావలిలో డాక్టర్ పేదల వైద్యులు గగుర్తింపు పొందారు. వారిసేవలు మరిచిపోలేనివి వారికి మా స్వచ్ఛంద సంస్థల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

డాక్టర్ను సన్మానిస్తున్న దృశ్యం

ఇప్పటి వరకు 124మెగా ఉచిత మెడికల్ క్యాంప్లు వ్యయ ప్రయాసలు లెక్క చేయకుండా నిర్వహించి ఎంతో మందికి వైద్య సహాయం అందిం చారు. పేద ప్రజలకు సాయ శక్తులప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో..డాక్టర్ ఎన్.శివ కుమార్ , షేక్ ఖాదర్ బాషా, , మొఘల్ సలీమ్ బేగ్, మధు సూదన రావు, ఖాదర్ బి, దిలీప్ కుమార్, ఘని బాష, మాలకొండారెడ్డి, రఫీ అహమ్మద్, సిబ్బంది, తదితరులు పా ల్గొన్నారు.

పాటల క్యాసెట్ ప్రారంభం

ప్రజాశక్తి ఇందుకూరుపేట:: బిజెపి, టిడిపి, జనసేన మూడు పార్టీలు మూకుమ్మడిగా పోటీ చేసిన ఒరిగేదేమీ లేదని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం మండలంలోని ఇందుకూరుపేట గ్రామంలో గడప కడుపుకి మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుణపాటి సురేష్ రెడ్డి ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి పై రూపొందించిన పాటల క్యాసెట్ ను ప్రారంభించారు. అనంతరం గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు.రెండు లక్షల కోట్లు ప్రభుత్వ పథకాల ద్వారా నాలుగు సంవత్సరాల లో అందజేశారన్నారు.

నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి ఆత్మకూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని, విద్యార్థులు సైతం కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ముఖ్యమంత్రి ఆశయాన్ని, తల్లిదండ్రుల కష్టాన్ని వథా చేయడం లేదని ఆత్మకూరు ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతనఆత్మకూరులోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశం మందిరంలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో ఉత్తమ మార్కులు సాధించిన వారిని సత్కరించి పురస్కారాలు, నగదు ప్రోత్సాహకాలు ప్రదానం చేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుని 2022-23లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జగన్నన ఆణిముత్యాల పేరిట ప్రభుత్వం సత్కరిస్తుం దన్నారు.విద్యారంగంలో పలు సంస్కరణలను అమలు చేస్తున్న ప్రభుత్వం విద్యలో నాణ్యత, నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ వేడుకలను నిర్వహిస్తోందన్నారు కార్యక్రమంలో వెంకటరమణమ్మ, డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, నాగులపాటి ప్రతాపరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

కావలిలో

ఇందుకూరుపేటలో

అనంతసాగరంలో

ప్రజాశక్తి-కావలి

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు)రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు గురువారం కావలి సిడిపిఒ ఆఫీసులో అంగన్వాడీ వర్కర్లు, యుడిసి పి. శిరీషకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు ప్రతి నెలా జీతం రాకపోయినా సెంటర్ల అద్దెలు, గ్యాస్ సిలిండర్లు, కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రతిరోజూ సెంటర్ల నిర్వహణకు వందల రూపాయలు డబ్బులు ఖర్చు పెడుతున్నారన్నారు.చేతి డబ్బులు పెట్టకుండా సెంటర్లు నడిచే పరిస్థితి లేదన్నారు.విధి నిర్వహణలో ఏ చిన్న లోపం ఉన్న, అధికారులు మెమోలు ఇవ్వడం, బెదిరింపులకు పాల్ప డడంతో అంగన్వాడీలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. అంగన్వాడి వర్కర్లు,హెల్పర్ల సమస్యల న్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కె. విజయలత, కె.సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేట

అంగన్వాడీ వర్కర్స్ ను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు టివివి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఓ హేన సుజన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల నెల జీతాలు బిల్లులు పెంచాలని, అంగన్వాడి వర్కర్లను ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడాలన్నారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోటేశ్వరరావు,జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా, మండల ఆటో యూనియన్ అధ్యక్షులు ఎస్.కె చాన్ బాషా,జిల్లా కమిటీ సభ్యులు మనోహర్ అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరం

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని అనంతసాగరం ప్రాజెక్టు సిడిపిఓ పద్మావతికి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ నెల నెల జీతాలు సక్రమంగా రాకపోయినా సెంటర్ల అద్దెలు చెల్లించుకుంటూ, నిత్యావసర సరుకులు కొనుగోలు చేసుకుంటూ ,సెంటర్లకు కరెంట్ బిల్లులు కట్టుకుంటూ అనేక ఇబ్బందులు పడుతూ అంగన్వాడి సెంటర్లు నిర్వహిస్తున్నారన్నారు. వచ్చిన జీతం వీటి నిర్వహణకే సరిపోతు ందన్నారు. 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్వాడీల బాధలను గుర్తించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నాగమణి, సునీత, హెల్పర్లు హబీబ్ గులాబ్, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

కావలిలో ధర్నా చేస్తున్న నాయకులు

ఆత్మకూరులో ధర్నా చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి

కావలి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని గురువారం ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సి.ఐ.టి.యు.)ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం మున్సిపల్ మేనేజర్ సికిందర్కి వినతి పత్రం అందజేశారు.ఈ ధర్నాలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య పాల్గొని మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ప్రస్తుతం ముఖ్యమంత్రి తాను అధి కారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని, హామీని ఇచ్చారన్నారు. ఆ హామీనీ నేటికీ అమలు చేయలే దన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఎన్నోసార్లు మున్సిపల్ కార్మికులుపర్మినెంట్ చేయాలని ఆందోళన చేసినప్పటికీ, నేటికీ చేయలేదన్నారు.కోవిడ్ కష్టకాలంలో ప్రాణాలను ఫణంగా పెట్టి పనులు చేశారని, వీరిని గుర్తించి ప్రభుత్వం వీరి సమస్యలనుపరిష్కరించడంలో విఫలమవుతుందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన పర్మినెంట్ హామీని వెంటనే అమలు చేయాలని, వారి సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సిఐటియు నాయకులు పి. పెంచలయ్య మాట్లాడుతూ కార్మికులు కొత్త కోరికలు ఏమీ కోరడం లేదన్నారు. అసాధ్యమైన టువంటి కోరికలు ఏమీ అడగడం లేదని, ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి హామీలనే అమలు చేయాలని అడుగుతున్నారన్నారు. నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ వారు అ డ ్ ు గ ్ ు త ్ ు న ్ న ్ ట ు వ ం టి సమస్యలనుపరిష్కరించలేదని కనీసం వారికి ఇచ్చేపనిముట్లు, కొబ్బరి నూనెలు, సబ్బులు, యూనిఫామ్ లు కూడా ఇవ్వడం లేదన్నారు. డైలీ కార్మికులను అవుట్సోర్సింగ్ లో చేర్చుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కష్ణ మోహన్, నాయకులు జి.మధుసూదన రావు, యూనియన్ నాయకులు తురక శీనయ్య, బిరదల మహేష్, ఒంగోలు రమేష్, పరుసు జేమ్స్, మహిళ నాయకులు పరుసు చిన్నమ్మ, పల్లెపాటి అనిత, అప్పాటి జ్యోతి కార్మికులు పాల్గొన్నారు.

– ప్రజాశక్తి ఆత్మకూర్ అర్బన్

మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ ఆత్మకూరు మున్సిపల్ కార్మికులు గురువారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు అందులో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ మేనేజర్ ఖాసిం కి వినతి పత్రం అందజేశారు సిఐటియు జిల్లా నాయకులు జీవీ శివప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని. అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని. రెండు నెలల హెల్త్ అలవెన్స్ రకాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఆత్మకూరు మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య గంట లక్ష్మీపతి , మున్సిపల్ యూనియన్ నాయకులు జి నాగేంద్ర ఎస్కే రిజ్వాన్ .యన్.రూబిన్ , గురవయ్య , మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి

ప్రజాశక్తి-అనంతసాగరం: ఉపాధి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన మెడికల్ కిట్, టెంట్ పనిముట్లు, మజ్జిగ, మంచినీళ్లు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగల పుల్లయ్య డిమాండ్చేశారు. గురువారం మండలంలో ఉపాధి హామీ పని ప్రదేశాలలో పర్యటించి కూలీలు సమస్యను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మండలం లోని గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశాలను పర్యటించామన్నారు. ఈ పని ప్రదేశాలలో కూలీలకు కనీస అవసరాలైనా మంచినీరు, మజ్జిగ, టెంట్, మెడికల్ కిట్లు సౌకర్యాలు లేవని తెలిపారు. ప్రభుత్వం అధికారులు వేసవి కాలంలో పని ప్రదేశాలలో టెంట్లో ఏర్పాటు చేయాలని కోరారు. పని ప్రదేశాలలో కూలీలే మంచినీళ్లు బాటిల్ తెచ్చుకుంటున్నారని అవి సరిపోక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడంలో భాగంగానే వేసవి అలవెన్స్ రద్దు చేసి కూలీలకి రావాల్సిన వేతనాలను తగ్గించిదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేదలు ఉపాధి హామీ పని పైన ఆధారపడి జీవించే కుటుంబాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ నేషనల్ మొబైల్ మోనిటరింగ్ ఫొటోస్ తీసుకువచ్చిందని దీనివలన ఫొటోలు పడక మాస్టర్ సరిగా లేకపోవడం వలన ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నెట్ సౌకర్యం లేని గ్రామాలలో నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులను పాత పద్ధతిలోనే కొనసాగించాలని మెట్ల వ్యవస్థను అభివద్ధి చేసే చట్టాన్ని కాపాడాలని కోరారు. ప్రభుత్వం పేదల పట్ల దురుసుగా వ్యవహరిస్తుందని ఈ చట్టాన్ని తీసేస్తే కోట్లాదిమంది గ్రామీణ పేదలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. రాబోయే కాలంలో ఈ చట్టం పరిరక్షణ కోసం వ్యవసాయ కార్మిక సంఘం పెద్ద ఎత్తున పోరాటాలకు సమర్ధమవుతుందని దానికిఅన్ని స్థాయిల్లోనూ అధికారులు సహకరించాలని కోరారు.

కూలీలతో మాట్లాడుతున్న మంగల పుల్లయ్య

ప్రజాశక్తి-కావలి

మండలంలోని గౌరవరం గ్రామంలో చెరువు కుంట ఉపాధి పనులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మార్పుడి రాధాకష్ణయ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఉపాధి హామీ కార్మికులు మాట్లాడుతూ మజ్జిగ ఇవ్వలేదని మంచినీళ్లు ఇవ్వలేదని వారం వారం బిల్లులు చెల్లించలేదని తెలియజేశారు.

గౌతంరెడ్డి స్మారకవనం త్వరలో పూర్తి

ప్రజాశక్తి-ఉదయగిరి: మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాలలో గౌతమ్ రెడ్డి స్మారక వనం ఆరు మాసాలలో ఏర్పాటు పూర్తి చేస్తున్నట్లు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఇంజనీర్ల తో స్థలాన్ని ఎంపిక చేసి స్మారకవనం పనులు వేగవంతంగా ప్రారంభిం చాలంటూ ఆదేశించారు. గతంలో ఉన్న వ్యవసాయ కళాశాలను యూనివర్సిటీగా గుర్తించేలా కళాశాల అభివద్ధి చేయాలని కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులకు సూచించారు. ఆరు మాసాల లోపల స్మారకవనాన్ని పూర్తిచేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి గా అధిష్టానం వద్ద రాజారెడ్డి పేరును ప్రస్తావించామన్నారు. రాజారెడ్డి పేరు పరిశీలనలో ఉందని రెండు రోజుల్లో అధిష్టానం పేరును వెల్లడించే అవకాశం ఉందన్నారు. ఆయనకు అవకాశం ఇస్తే ఆగిపోయిన గడపగడపకు కార్యక్రమం పూర్తి చేసి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు. నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుస్తాడంటూ ధీమా వ్యక్తం చేశారు . ఈ విషయంలో అధిష్టాన నిర్ణయం శిరోధార్య మన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజగోపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు ఇంజనీర్లు జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుదుద్దీన్, వైసిపి నాయకులు అక్కి భాస్కర్ రెడ్డి, వెంగళరెడ్డి, కష్ణారెడ్డి ఇత్తడి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపి మేకపాటి

ఇన్ఛార్జ్ తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు: తహశీల్దారుగా బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి అబ్దుల్ హమీదును ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం కొండాపురం తహశీ ల్దారుగా విధులు నిర్వహిస్తున్న షేక్ మహమ్మద్ హుస్సేన్ ను ఇన్ఛార్జ్ తహశీల్దారుగా నియ మిం చినట్టు ప్రభుత్వ ఉత్తర్వులు అందినట్లు తెలిపారు.

మెరుగైన విద్యనందించాలి

ప్రజాశక్తి-కొడవలూరు :నార్తురాజుపాలెంలోని హై స్కూల్ ప్లస్ (బాలికలు)లోపది ఉత్తీర్ణులైన విద్యార్థులను చేర్చాలని కోరుతూ హై స్కూల్ ప్లస్ అధ్యాపక బందం యల్లాయపాలెం హై స్కూల్ హెచ్ఎం రామలింగయ్యకు గురు వారం వినతి పత్రం ఇచ్చారు. నార్త్ రాజుపాలెం హైస్కూల్ ప్లస్ లో డిజిటల్ బోర్డుల ద్వారా మెరుగైన వైద్య బోధన అందిస్తున్నందున విద్యార్థులకు సూచించి ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో హై స్కూల్ ప్లస్ అధ్యాపకులు ఎస్.కె రఫీ అహ్మద్ నాగ మల్లికార్జున రావు వెంకట్ నరేంద్ర బాబు నాయుడులు ఉన్నారు.

అవార్డులు ప్రదానం

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కప్పరాల తిప్ప గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గస్థాయి అవా ర్డుకు జి.భవ్య ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ బిట్రగుంట జూనియర్ కళాశాలలో ఇంటర్ సీనియర్ చదువుతున్న జి భవ్య శ్రీ కి 789/1000 మార్కులు సాధించి నందుకు అవార్డుకు ఎంఎ కైనట్లు తెలిపారు. కార్యక్ర మంలో కళాశాల అధ్యాప కులు, విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు:

శ్రీ మానసా దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహి ం చడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త యజ్ఞేశ్వర రావు తెలిపారు. తూర్పు రొంపిదొడ్ల గ్రామ ంలో వెలిసినటువంటి శ్రీ మానసా దేవి ఆల యంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-మర్రిపాడు:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్ర మంలో భాగంగా గురువారం నియోజకవర్గ స్థాయిలో ఇంటర్మీడి యట్ విద్యా విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఒరుగంటి నందిని ఎంపీసీ విభాగంలో 975 మార్కులు, సిఇసి విభాగంలో 840 మార్కులు సాధించిన కన్నె మరకల వాణి లను ఆత్మకూరు ఎమ్మెల్యే మేక పాటి విక్రమ్ రెడ్డి శాలువా కప్పి అభినందిం చారు.ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే ఒక్కొక్కరికి రూ.15వేలు నగదు బహుమతి, ప్రశంసా పత్రంను అంద జేశారు.తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

డ్రమ్ సీడ్ పద్ధతిలో వరిసాగుకు ఖర్చు తక్కువ

ప్రజాశక్తి-మర్రిపాడు:డ్రం సీడ్ పద్ధతిలో సాగు చేస్తున్న వరి పంటలను డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ శివన్నారాయణ పరిశీలించారు.దాదాపుగా 30 ఎకరాలలో ఈ రెండురకాల పద్ధతులను చెంగారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి సాగు చేస్తున్నారు. ఈ పద్ధతుల వలన సుమారుగా రూ.6నుంచి రూ.7 వేలు ఖర్చు తగ్గిందన్నారు. అదేవిధంగా పైరు బాగుందని రైతులు తెలియజేశారు. వరి పంటలలో సిఫార్సు చేసిన మోతాదులో నానో యూరియా నానో డి.ఏ.పి.లను వాడటం వలన కూడా రైతులు పంట సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చన్నారు.అనంతరం పంటపాలెం గ్రామంలో సాగు చేస్తున్న వేరుశనగ పంటలను వారు సందర్శించారు.

సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-జలదంకి: భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలైనా రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కరిస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు. మండలంలోని బ్రాహ్మణ క్రాక వన్, బ్రాహ్మణక్రాక టు లైబ్రరీ ,ఎంపీ యూపీ స్కూల్ లలో గురువారం రెవెన్యూ సదస్సు జరిగింది. స్థానిక సర్పంచ్ ఇండ్ల సుధాకర్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహశీల్దారు మాట్లాడుతూ భూ సమస్యలకు సంబంధించి తగిన ఆధారాలతో అర్జీలు ఇస్తే వాటిని తప్పక పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ కన్వీనర్ దగ్గు మాటి మాల్యాద్రి రెడ్డి, వంటేరు జై చంద్రారెడ్డి ,తుమ్మల శ్రీనివాసుల రెడ్డి, వంటేరు గోవర్ధన్రెడ్డి, వీఆర్ఒలు బాలకోటయ్య ,వై.శివప్రసాద్ పాల్గొన్నారు.

ఆదరణలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వ ర్యంలో నిర్వహించబడుతున్న ఆదరణ కేంద్రంలో గురువారం ఘనంగా రామిశెట్టి వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామిశెట్టి వెంకట సుబ్బారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అనాధల మధ్యలో కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. ఆదరణ కేంద్రంలో వారికి పండ్లు పోషక విలువలతో కూడుకున్న ఆహారపు పొట్లాలను అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి మెతుకు రాజేశ్వరి మాట్లాడుతూ బడుగు ,బలహీన వర్గాలకు అండదండగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్ర మాలు చేపట్టిన రామిశెట్టి వెంకట సుబ్బారావు చేశారని ,మరిన్ని జన్మ దినోత్సవాలు నిర్వహించు కోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెతుకు ఓం శ్రీ షేక్ సన్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపండి

ప్రజాశక్తి-అల్లూరు:

ప్రతి ఒక్కరూ పిల్లలను అంగన్ వాడీ కేంద్రాలకు పంపాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఆర్టిఆర్ కాలనీలో జన భాగీ దారి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ 3-6 సంవత్సరాల పిల్లలను కేంద్రాలకు పంపి నట్లయితే చదువుతోపాటు ఆటపాటలు మానసిక ఉల్లాసం, వ్యక్తిత్వ వికాసం కలిగి ఉంటారని వివరించారు. ఆరేళ్ల వయసు చాలా కీలకమైనదని నేర్చుకున్న ప్రతి విషయం చాలా గుర్తుంటుందని తెలియపరిచారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

ఉత్తమ ప్రతిభ పురస్కారాలు

ప్రజాశక్తి-ఉదయగిరి:పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభ పురస్కారాలు అందిస్తున్నట్లు మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి ఒక ప్రక టనలో గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ ద్వితీయ తతీయ ఫలితాలను సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు మెడల్ తో పాటు ప్రశంసా పత్రం ప్రథమ స్థానంలో సాధించిన వారికి 3 వేలు నగదు ద్వితీయ తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు 2 వేలు వెయ్యి రూపాయలు నగదు ప్రోత్సాహం అందిస్తామని ఆయన తెలిపారు.

.ఘనంగా చింతం శేషారెడ్డి వర్ధంతి

ప్రజాశక్తి-కావలి:కావలి మండలం, గౌరవరం గ్రామంలో చింతం శేషారెడ్డి 43వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి, రైతు సంఘం బోగోలు మండల కమిటీ నాయకులు ఉప్పాల యానాదయ్య, సిఐటియు నాయకులు జాను, మధు, చింతం వేణుగోపాల్ రెడ్డి శేషారెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టి మాల్యాద్రి మాట్లాడుతూ 1979లో జిల్లాలో తుఫానులో దెబ్బతిన్న రైతాంగానికి సహాయం చేయమని జిల్లా బంద్ సందర్భంగా కావలి ఆర్డిఓ ఆఫీస్ వద్ద జరిగిన పోలీస్ కాల్పులలో చింతం శేషారెడ్డి అమరుడు అయినాడని తెలిపారు.కార్యక్రమంలో శ్రీదేవమ్మా, చింతం పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-సంగం:స్థానిక గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ భవనాన్ని, గ్రంథాలయం లో ఉన్న పుస్తకాలను పరిశీలించారు. అనంతరం రికార్డులు పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు విజయ వంతంగా నిర్వహించా మన్నారు.విద్యార్థులు గ్రంథాలయాలను సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లాలో సెస్ బకాయిలు వసూలు కాకపోవడంతో గ్రంథా లయాల మరమ్మతులు చేయలేక పోతున్నా మన్నారు.కలెక్టర్ దష్టికి తీసుకెళ్లి గ్రంథాలయాల అభివద్ధికి కషి చేసేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ రవీంద్రా రెడ్డి పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో నిర్మాణ పనులు

ప్రజాశక్తి-సంగం:సంగం పెన్నా బ్యారేజి వద్ద ఉన్న హిందూ శ్మశాన వాటికను అధికారులు అభివద్ధి చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా అధ్వాన స్థితిలో ఉన్న హిందూ శ్మశాన వాటిక పై వైసీపీ నాయకులు కాకు మధుసూదన్ యాదవ్ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. దహన సంస్కా రాలు అంత్య క్రియలు చేసుకునేందుకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. జగనన్నకు చెబుదాం ఫిర్యాదు పై ఎంపీడీఓ గోపి13 రోజుల్లోనే స్పందించారు. హిందూ శ్మశాన వాటికను వెంటనే అభివద్ధి చేయాలని పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ వైసీపీ నాయకులు కాకు మధుసూదన్ యాదవ్ తో కలిసి శ్మశాన వాటికలో ప్రొక్లైన్ సహాయంతో జంగిల్ క్లియరెన్స్, లెవలింగ్ పనులు చేపట్టారు.

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-అనంతసాగరం:మండలంలో 67వ జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న పేద రైతులు వ్యవసాయ కార్మిక సంఘం సిపిఎం ఆధ్వర్యంలో రైతులు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని కలిసి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగల పుల్లయ్య మాట్లాడుతూ భూములు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం బహిరంగ మార్కెట్లో ఉన్న విలువను బట్టి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రెవెన్యూ అధికారులు నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించి రైతుల నుండి భూములు లాక్కొని పెట్టుబడిదారులకు రహదారులు ఏర్పాటు చేస్తున్నారని భూమి బతుకుతున్న పేదల కడుపు కొట్టి నష్టపరిహారం తక్కువగా ఇవ్వడం భావ్యం కాదన్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని నిర్వాసితులకు నష్టపరిహారం పెంచే విధంగా చర్యలు తీసుకోగలరని కోరారు .ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు అన్వర్ బాష సాధిక్ భాష, లక్ష్మీనారాయణ, అంజయ్య, కృష్ణారెడ్డి ,పెంచలమ్మ ,ఆది లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No.2337 of 2021

Between:
Union Bank of India,
[A Govt. of India undertaking]
[formerly]Andra Bank rep.by its Manager,
Credit Card Division Head Office, Koti,
Sultan Bazar, Hyderabad.
...Plaintiff.

And

1.D.Nageswara Rao,S/o. Penchalaiah,
Aged about 46yrs, Occ: Business,
Thogata Street, Podalakur,
Nellore-A.P - 524345
or
2. .D.Nageswara Rao, S/o. Penchalaiah,
Proprietor, DNR Enterprises,
Main Road, Podalakur, Nellore.
or
3. .D.Nageswara Rao, S/o. Penchalaiah,
Aged about 46yrs, Occ: Business .
Bhavani Nagar, Rajampeta,
Kadapa-516115.
...Defendant.

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 2337 of 2021 on the file of Hon'ble II Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 1,93,241.15 pertaining to your credit card no ending with -8004. You are therefore directed to appear in person or through Advocate on 6.7.23 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18,
Chikkadapalli,Hyderabad.
Cell:98496-66587